International Theatre Institute
World Organization for the Performing Arts
Indian Centre of ITI

IAPAR
INTERNATIONAL ASSOCIATION FOR PERFORMING ARTS AND RESEARCH

# ప్రపంచ రంగస్థ దినోత్సవ సందేశం 2023 - సమీహ అయోబ్

ప్రపంచం నలు మూలల ఉన్న రంగస్థల కళాకారులు నా మిత్రులందరికీ,

నేను ఈ సందేశాన్ని ప్రపంచ రంగస్థల దినోత్సవం రోజున రాస్తున్నాను, నేను మీతో మాట్లాడు తున్నందుకు ఎంతైతే ఆనందం తో ఉప్పొంగిపోతున్నానో, మనం అందరం బాధపడుతున్న భారం– రంగస్థల , రంగస్థలేతర కళాకారులు – ప్రపంచంలో ఇవాళ ఉన్న స్థితి మధ్య నలిగిపోతున్న ఒత్తిళ్లు, మిశ్రమ భావాల వలన నాలో ప్రతి నారాన్ని వణుకుతోంది. ఇవాళ మన ప్రపంచం చూస్తున్న పరిణామాలు ఘర్షణలు, యుద్ధాలు, ప్రకృతి వైపరిత్యాలు అనే కారణాలు భౌతిక ప్రపంచం మాత్రమే కాదు , మన ఆధ్యాత్మిక ప్రపంచం, మానసిక శాంతి మీద కూడా విధ్వంస ప్రభావాన్నిచూపటానికి అస్థిరత్వం వలన కలిగిన ప్రత్యక్ష ఫలితం అని చెప్ప వచ్చు.

ఈ రోజ నేను మీతో మాట్లాడుతున్నప్పుడు , ఒక వైపు నాకు ఒక భావన ఉంది, ఏమిటంటే ప్రపంచం మొత్తం ఒంటరి ద్వీపాల లాగా అవుతోందని లేదా మంచుతో నిండి ఉన్న దారిలో పడవలు వెళ్లిపోతున్నట్లు , ఒక్కక్కటి వాటి ప్రయాణాన్ని విస్తరిస్తూ, గమ్యం లేకుండా తేలుతూ, దానికి మార్గాన్ని దారి చూపిస్తున్న మార్గం ఏదీ చూడకుండా వెళుతున్నాయి , అయినా కూడా, గర్జిస్తున్న సముద్రం మధ్య లో సుదీర్ఘమైన ఒడిదుడుకుల తర్వాత దానికి దగ్గర ఉన్న ఒక సురక్షిత ఓడ రేవుకు చేరాలనే ఆశతో అది ప్రయాణం సాగిస్తూ ఉంది.

మన ప్రపంచం ఈ రోజ ఉన్న దాని కంటే ఎక్కువ సన్నిహితంగా ఎప్పుడూ లేదు , కానీ అదే సమయంలో అది ఈనాడు ఉన్నట్లు మరింత వైరుధ్యం, ఒకరి నుంచి ఒకరికి దూరంగా కూడా లేదు . ఇక్కడే మన సమకాలీన ప్రపంచం మన మీద విధించిన నాటకీయ అసంబద్ధత ఉంది. అయినా కూడా, మనం సాక్షాత్తుగా చూస్తున్న వార్తా ప్రసారం , ఆధునిక ప్రసార మాధ్యమాల కలయిక అన్నీ భౌగోళిక సరిహద్దులను పటాపంచలు చేశాయి, ప్రపంచం చూస్తున్న ఘర్షణలు, ఉద్రిక్తతలు, తార్కిక జ్ఞానం లోని హద్దులను దాటిపోయాయి, ఈ స్పష్టమైన పాలన మధ్య ఒక ప్రాధమిక భిన్నత్వం సృష్టించింది , అది మనల్ని సాధారణ రూపంలో ఉన్న మానవత్వ నిజమైన సారాంశం నుంచి దూరం చేసింది .

రంగస్థలం దాని అసలు సారాంశంగా మానవత్వం అనే నిజమైన ధర్మం మీద ఆధార పడిన స్వచ్ఛమైన మానవ చర్య, అదే జీవితం. గొప్ప మార్గదర్శకుడు కాన్‌స్టాంటిన్ స్టానిస్లావ్‌స్కీ మాటల్లో , " రంగస్థలం లోనికి పాదాల మీద బురద తో ఎప్పుడూ రావద్దు. మీ దుమ్ము, ధూళిని బయట వదిలివేయండి. మీ చిన్న బాధలు , గొడవలు, చిన్న ఇబ్బందులు మీ బహిర్గత వస్త్రధారణతో తనిఖీ చేసుకోండి – మీ జీవితాన్ని నాశనం చేసే అన్నీ అంశాలు, మీ కళ నుండి మీ దృష్టిని మరల్చే అన్నింటినీ - గుమ్మం వద్ద వదిలివెయ్యండి ." మనం రంగ భూమి ఎక్కిన ప్పుడు, మనం మనలో ఉన్న ఒక మనిషి కోసం మాత్రమే పైకి వెళతాము , కానీ ఈ ప్రపంచంలో మనం సృష్టిస్తున్న చాలా జీవితాలను మార్చటానికి ఈ జీవితానికి విభజించి , పునరుత్పత్తి చేసే సామర్థ్యం ఉంది, అలా అది జీవితం అవుతుంది, వర్ధిల్లి, దాని సువాసనలను ఇతరులకు వ్యాప్తి చేస్తుంది .

ప్రపంచం లో నాటకరంగంలో మనం నాటక రచయితలు, దర్శకులు, నటులు, చిత్రకళాకారులు, కవులు, సంగీత దర్శకులు, నృత్య దర్శకులు , సాంకేతిక నిపుణులు లాగా , అందరూ, మినహాయింపు లేకుండా ఏమి చేస్తున్నామంటే మనం రంగస్థలం పైకి రాక ముందు ఉనికిలో లేని జీవితాన్ని సృష్టిస్తున్నాము . బాధ్యతతో దానిని అందుకునే చేతిని , హృదయంలో ఉంచుకోగల ప్రేమించే హృదయాన్ని , సానుభూతి పొందే అంతఃకరణ మనస్సుని, నిబ్బరమైన బుద్ధి, అది కొనసాగించి , మనుగడలో ఉండటానికి అవసరమైన కారణాలను ఇచ్చే అర్హత ఈ జీవితానికి ఉంది .

రంగభూమి మీద మేము చేస్తున్నది స్వయంగా జీవితం లోని ప్రవర్తన అని చెప్పటానికి నేను అతిశయోక్తి చేయటం లేదు , దానిని శూన్యం నుంచి సృష్టించటం , చీకటిలో వెలుగుతున్న ఒక జ్వలించే నిప్పు లాంటిది , రాత్రి లోని చీకటిని వెలిగిస్తూ, దాని చల్లదనాన్ని వెచ్చ పరుస్తుంది. మనమే జీవితానికి ఆ శోభ ని ఇస్తాము . మనమే దానిని మూర్తీభవించేలా చేస్తాం . మనమే దానిని చైతన్యంగా, అర్థవంతంగా చేస్తాము . ఇంకా, మనమే దానిని అర్థం చేసుకోవటానికి కారణాలు అందిస్తాము. మనమే కళ లోని వెలుగుని అజ్ఞానం , తీవ్రవాదం అనే చీకటిని ఎదుర్కోవటానికి ఉపయోగిస్తాము . మనమే జీవిత సిద్ధాంతాన్ని అంగీకరిస్తాము, ఆ విధంగా జీవితం ఈ ప్రపంచంలో విస్తరిస్తుంది . దీని కోసం , మన ప్రయత్నం, సమయం , చెమట, కన్నీళ్ళు , రక్తం, నరాలు వినియోగిస్తాము , ఈ ఉన్నతమైన సందేశం సాధించటం కోసం ప్రతి చర్య చేస్తాము , నిజంలోని విలువలు , మంచితనం, సౌందర్యం రక్షిస్తూ,నిజంగా జీవితం జీవించటానికి అర్హత ఉంది అని నమ్ముతాము .

ఈ రోజు నేను మీతో మాట్లాడుతున్నాను , కేవలం మాట్లాడటానికి మాత్రమే కాదు, లేదా అన్నీ కళల తండ్రి అయిన " రంగస్థలం", ప్రపంచ దినోత్సవం రోజున సంబరం జరుపుకోవటానికి కూడా కాదు . దాని కన్నా , మిమ్మల్ని కలిసి కట్టుగా ఉండమని ఆహ్వానిస్తున్నాను , మనం అందరం , చేతిలో చేయి , భుజంతో భుజం , మన గొంతులన్నీ ఎలుగెత్తి పిలవాలి , మనం రంగస్థలంలో రంగభూమి మీద అలవాటు అయినట్టు , ప్రపంచం అంతటికీ మనస్సాక్షిని మేలుకొలిపేందుకు మన మాటలు బహిర్గతం కావాలి , కోల్పోయిన మానవత్వ సారాన్ని నీలోనే శోధన చేయాలి . స్వాతంత్ర్యం , ఓర్పు , ప్రేమించే , సానుభూతి, సామ్యత , అంగీకరించే మానవుడు .

ఈ నీచ ప్రతిబింబం లోని రాక్షసత్వం , జాతి విభేదాలు , పనికిరాని ఘర్షణలు , ఏక పక్ష ఆలోచన , తీవ్రవాదం ని మీరు తిరస్కరణ చేయాలి . మనుష్యులు ఈ భూమి మీద , ఆకాశం కింద వేల సంవత్సరాలు నడిచారు , ఇంకా నడుస్తూనే ఉంటారు . కాబట్టి , నీ పాదాన్ని యుద్ధాల బురదలో , చెడు ఘర్షణల నుంచి తీసేయండి , దానిని రంగభూమి ద్వారం దగ్గరే వదిలేయండి . బహుశా అప్పుడు మన మానవత్వం , ఏదైతే సందిగ్ధంలో కప్పబడిందో , అది మళ్ళీ ఒక సారి నిర్దిష్ట నిశ్చయిత్వం అవుతుంది, మనం మనుష్యులమని, మనం అందరం మానవత్వం లో సోదర , సోదరీమణులు అని మనందరినీ నిజంగా గర్వంతో ఉండే అర్హతను ఇస్తుంది,

ఇది మా ఆశయము , రచయితలు, జ్ఞానోదయం అనే వెలుగును చూపించే మార్గదర్శకులు గా , మొదటి రంగభూమి మీద , మొదటి నటుడు మొదట ప్రదర్శన నుంచి , ముందుండి ప్రతి నీచమైన, అసహ్యమైన , అమానవీయతలను ఎదిరిస్తూ ఉన్నాం . మనం దానిని అందంగా , స్వచ్ఛత , మానవత్వంతో ఉన్న ప్రతి దానిని ఎదిరిస్తాము . మనకే , ఇంకెవ్వరికీ జీవితాన్ని విస్తరించే సామర్థ్యం లేదు . ఒక ప్రపంచం, ఒక మానవత్వం అనే ఉద్దేశ్యం కోసం మనం అందరం కలిసి ప్రచారం చేద్దాము.

---

International Theatre Institute / World Theatre Day Message 2023
Samiha Ayoub, Actress, Egypt.
Telugu (India) Translation: Dr. P. V. Radhika